# INTERNATIONAL INDIAN SCHOOL,DAMMAM

## Summative Assessment - 1 ( JUNE 2014 )

**SUB - TELUGU, CLASS - VIII** **Time : 3 : hours**

**Marks : 90**

---

**Write all the answers in answer sheet.**

A) ఈ క్రింది పదములకు వ్యతిరేకపదములు వ్రాయుము. ( Any 4) 4m

1) కార్యం x 2) ఉపాయం x 3) సుగుణం x

4) ప్రధానం x 5) సుమతి x

B) ఈ క్రింది పదములకు అర్థములను వ్రాయుము. ( Any 6) 6m

1) కుంభము = 2) దండాలు = 3) వరిమడి =

4) అప్రియము = 5) జాబు = 6) నగరము =

7) ఆరాటం = 8) సాహుకారు = 9) చీకుముళ్ళు=

C) ఈ క్రింది పదములకు పర్యావాచ పదములు వ్రాయుము. ( Any 5) 5m

1) పాలు = 2) ఉప్పు = 3) నీరము =

4) మహి = 5) మాట = 6) నది =

D) ఈక్రింది పదాలను సొంతవాక్యములలో ఉపయోగించుము. ( Any 6 ) 6m

1) కోరికలు 2) అనుమానం 3) ఉపాయం 4) జయజయనాదాలు

5) చైతన్యం 6) పరిస్థితి దిగజారటం 7) స్వార్థపరత 8) మూటలు మోయడం

E) ఈ క్రింది పదములకు విగ్రహవాక్యములు వ్రాయుము. ( Any 5) 5m

1) ప్రజలభావాలు 2) ఇద్దరుబాలలు 3) ధర్మపధము

4) రేయ్యుపగలు 5) మణిపూసలు 6) సుమతి

F) ఈ క్రింది పదములను విడదీసి సంధి పేరు వ్రాయుము. ( Any 5) 5m

1) అనగనగ 2) ఒరులేయవి 3) నాలుగైదు

4) ఏమంటివి 5) ప్రేమాశ్రువులు 6) నాలుగాకులు

**G) ఈ క్రింది పదములను కలిపి వ్రాయుము.** ( Any 5) 5m

1) అతడు+ఎక్కడ 2) ఒక్కటి+ఒక్కటి 3) మరి+ఎలా

4) అది+ఎట్లా 5) ఇది+అంతా 6) మనసు+ఐన

**H) ఈ క్రింది పదములకు సరియైన అర్థాలను గుర్తించుము.** 2m

1) తనువు

ఎ) ఆహారం బి) శరీరం సి) బరువు

2) అలుగు

ఎ) ఇల్లు బి) బాణం సి) ముల్లు

3) జుంటీగలు

ఎ) కందిరీగలు బి) తేనెటీగలు సి) జోరీగలు

4) జగడం

ఎ) పోట్లాట బి) పొగడ్త సి) రోడ్డు

**I) ఈ క్రింది వాక్యంలో పరుషాలను గీత గీసి గుర్తించుము.** 2m

తోటివారికి సహాయపడకుండా దాచిన ధనం మనకు దక్కదు

**J) ఈ క్రింది ఇచ్చిన మాటలలో సరళాలతో మొదలైన మాటల్ని గుర్తించండి.** 2 1/2m

జలజము , గొప్ప , కార్యము , దానము , కలము , డబ్బు ,

గీత , డేగ , తళుకు , డమరు , బావి , జలగ , దారి

**K) ఈ క్రింది అక్షరాలలోని పరుషాలను,సరళాలను గుర్తించండి.** 2 1/2m

**క గ ఘ త ద ధ చ జ ఝ ట డ ఢ ప బ భ**

**L) ఈ క్రింది ఇచ్చిన మాటలలో ఉష్మాలను గుర్తించండి.** 1 1/2m

సుభాషితరత్నావళి , విశ్వామిత్రచరిత్ర , రామేశ్వరమహత్యము ,షట్పదము

**M) ఈ క్రింది ఇచ్చిన మాటలలో అంతస్థాలతో మొదలైన మాటల్ని గుర్తించండి.** 2m

రవి , సరళ , పల , హాయము , లత ,షరతు , అంపము , పుష్పము

యతి , అలుగు , వటము , లయము , జాతర , లవణము

**N) ఈ క్రింది మాటల్ని అర్థాలను జతపరచండి.** 2 1/2m

| | |
|---|---|
| 1) విశేషణం | a) కాకినాడ |
| 2) క్రియ | b) అతడు |
| 3) సర్వనామం | c) ఔరా! |
| 4) అవ్యయం | d) త్రాగాను |
| 5) నామవాచకం | e) పుల్లగా |

**O) ఈక్రింది సామన్య వాక్యాలను కలిపి వ్రాయండి.** 2 1/2m

1) మాధవి బాగా చదివింది. మాధవి ఎక్కువ మార్కులు తెచ్చుకున్నది.

2) కల్పన పాడుతుంది.కల్పన నాట్యంచేస్తుంది.

3) అశ్విని అక్క.జ్యోతి చెల్లెలు.

4) వైష్ణవి పుస్తకం చదివింది. వైష్ణవి నిద్రపోయింది.

5) ఉదయ్ భోజనం చేశాడు. ఉదయ్ సినిమాకి వెళ్ళాడు.

**P) ఈక్రింది వాక్యాలలోని జంట పదములను గుర్తించి వ్రాయండి.** 2 1/2m

1) నది ఒడ్డున ఒక స్త్రీ బోరు బోరున ఏడుస్తున్నది.

2) పిల్లలు బడికి చక చక నడిచి వెళ్ళారు.

3) కోయిలలు కిల కిల కూస్తున్నాయి.

4) కొండ మీద నుండి నీళ్ళు జల జల జాలువారుతున్నాయి.

5) పిల్లలు పక పక నవ్వుతున్నారు.

**Q) ఈక్రింది ఖాళీలను పూరించండి.** 2 1/2m

1) పనిని తెలిపేమాట ____________

2) పేరుకు బదులుగా వాడేది ______________

3) పేరును తెలిపే పదం _________________

4) నామవాచకానికి,లేదా సర్వనామానికి తెలిపే గుణం __________________

5) లింగ,వచనం,విభక్తులు వల్ల మారనిది ___________________

R) ఈక్రింది పద్యమును చదివి,ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను వ్రాయండి. 2 m

కుండ కుంభమన్న కొండ పర్వత మన్న
నుప్పు లవణ మన్న నొకటి కాదె
భాష లిట్టే వేరు పరతత్త్వ మొకటి
విశ్వదాభిరామ వినుర వేమ !

ప్రశ్నలు.

1) కుంభము అంటే ఏమిటి ?

2) కొండకు పర్యాయపదము వ్రాయండి.

3) ఉప్పును సంస్కృతములో ఏమంటారు.

4) భాష లిట్టే వేరు దైవం ఒకటే అని అర్థం వచ్చే పద్యపదాని వ్రాయండి.

S) ఈ క్రింది వాక్యాలలో గీత గీసిన పదాల స్థానంలో వాటి అర్థాలను తెలిపే మాటలను వ్రాసి వాక్యాన్ని మళ్ళీ వ్రాయండి. 1 1/2m

1) సత్ప్రవర్తన వల్ల జనానికి మేలు జరుగుతుంది.

2) ఆహారం మితిమీరి తింటే అనారోగ్య పాలవుతారు

3) పేదలమీద ధనవంతులు కృప చూపించాలి.

T) ఈక్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యములో సమాధానము వ్రాయుము. 6m

1) గుడి దగ్గర స్పృహ తప్పింది ఎవరు ?

2) ఉత్తరం ఎవరు ఎవరికి వ్రాయమన్నారు ?

3) సుమతీ శతకం రచయత ఎవరు ?

4) ఇతరులకు బాధ కలిగిచే పనులేవి ?

5) విజయం సాధించడానికి మూలం ఏది ?

6) జారిన గుండె రచయత ఎవరు ?

U) ఈక్రింది ప్రశ్నలలో ఏవైన నాలుగు ప్రశ్నలకు సమాధానము వ్రాయుము. 12m

1) ప్రజలు గ్రామం వదిలి ఎందుకు వెళ్ళారు?

2) ఇతరులకు బాధ పెట్టెలా మాట్లాడ కూడదు. ఎందుకు ?

3) అవ్వను ఎవరు కాపాడారు? ఎలా కాపాడారు ?

4) మ్రోగిన గంటల గేయ రచయత గురించి వ్రాయండి?

5) ఇంట్లో తమ వాళ్ళెవరు లేకుండా ఉంటే ముసలి తల్లిదండ్రుల బాధ ఎలా ఉంటుంది?

6) గుడి గంటలు ఎందుకు మ్రోగాయి?

V) ఈ క్రింది గద్యాంశమును చదివి దాని క్రింద యిచ్చిన ప్రశ్నలకు సమాధానము వ్రాయుము. 10m

అనగనగా ఒక ఊరికి ఒక రాజుగారు వుండేవారు. ఆయనికి చుట్టు పక్కల అన్ని రాజ్యాల్లో కన్న తన రాజ్యం గొప్పదిగా గుర్తించపడాలని చాలా ఆశగా వుండేది.ఒక సంవత్సరం దీపావళి పండుగ దగ్గిర పడుతుంటే రాజుగారికి ఓ ఆలోచన వచ్చింది. అన్ని రాజ్యాలకన్న న రాజ్యం లో పండుగ బాగా జరిగింది అనిపించుకోవాలని ఒక పోటీ ప్రకటించారు. రాజ్యంలో అందరికన్న బాగా దీపాలు పెట్టిన వారికి రాజుగారు స్వయంగా బహుమా నం ఇస్తారని రాజ్యమంతా ఢండోరా వెయ్యించారు.రాజ్యంలో ప్రజలంతా కూడా పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఒకరినిమించి ఒకరు ఇంటికి దీపాలు పెట్టుకుని అలంకరించుకున్నారు. దీపావళి రోజు సాయంత్రం రాజుగారు తన పరిచారకులతో రాజ్యాన్ని పర్యటించారు. యెన్నో అద్భుతమైన ఇళ్ళను చూసి చాల సంతోషించారు.ఊరి చివరలలో మట్టుకు ఒక ఇల్లు చీకటిగా కనిపించింది. రాజుగారు ఆ ఇంటిని చూసి "ఆ ఇంట్లో యెవరుంటారు? యెందుకు వాళ్ళు ఇల్లు అలంకరించుకోలేదు?" అంటూ ఆ ఇంటి వైపుకు అడుగులు వేశారు.ఇంటి దగ్గిరకు వెళ్ళి చూస్తే ఇంటి బయిట రహదారి లో ఒక చిన్న దీపం వెలుగుతోంది. ఆ దీపం వెలుగులో రహదారిలో ఒక గొయ్యి కనిపించింది. ఇంటి అరుగు మీద ఒక అవ్వ కూర్చుని ఆ దీపం ఆరిపోకుండా అందులో నూనె పోస్తోంది.ఇది చూసిన రాజుగారు, "అవ్వ, నువ్వు ఇక్కడ యెమి చేస్తున్నావు? మీ ఇంటికి దీపాలు యెందుకు పెట్టలేదు?" అని అడిగారు."నా దగ్గిర రోజు ఒక్క దీపం పెట్టే అంత డబ్బే వుంది. రహదారి మీద ప్రయాణం చేసే బాటసారులు ఈ గొయ్యి కనిపించకపోతే ఇందులో పడిపోతారు. అందుకే దీపం నా ఇంటిలో పెట్టుకోకుండా నేను రోజు వచ్చి ఇక్కడ దీపం పెడతాను" అని చెప్పింది.జవాబువిన్న రాజుగారు చాల ఆశ్చర్యపోయారు. ఊళ్ళో అందరూ వారి ఇళ్ళని దీపాలతో అలంకరించికుంటే అవ్వ మట్టుకు బాటసారులకు దారి చూపించటంకోసం దీపం పెట్టిందని, రాజ్యంలో అందరికన్న బాగ దీపాలు పెట్టినది ఆ అవ్వేనని ప్రకటించి, బహుమానం కూడా ఆ అవ్వకి ఇచ్చారు. మర్నాడే రాజుగారి ఆదేశంపై పనివాళ్ళు వచ్చి రహదారిలో వున్న గోతిని మరమ్మత్తు కూడా చేసారు.



P.T.O

**ఈ క్రింది ఖాళీలను పూరింపుము.**

1) రాజు గారు ఒక ____________________ ప్రకటించారు.

2) రాజ్యమంతా ________________________ వెయ్యించారు.

3) ఊళ్ళో అందరూ వారి ఇళ్ళని ______________________ అలంకరించికున్నారు.

4) ఊరి చివరలలో మట్టుకు ఒక ఇల్లు __________________ కనిపించింది.

5) ఆ దీపం వెలుగులో ____________________ లో ఒక గొయ్యి కనిపించింది.

**ఈక్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

1) రాజు గారికి తన రాజ్యం గురించి ఎటువంటి ఆశ వుండేది ?

2) రాజు గారు రాజ్యమంతా ఏమని ఢిండోరా వేయించారు ?

3) అరుగు మీద కూర్చున్న అవ్వ ఏమి చేస్తుంది ?

4) రాజు గారు , మీ ఇంటికి దీపాలు యెందుకు పెట్టలేదు ?" అని అడిగిన ప్రశ్నకు అవ్వ ఏమి చెప్పింది ?

5) రాజు గారు అవ్వకి బహుమానం ఎందుకు ఇచ్చారు ?